

మంచిర్యాల అర్బన్ : వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

## ఘనంగా బోనాలు

మంచిర్యాల అర్బన్/చెన్నూర్ రూరల్/హాజీపూర్/కోటపల్లి/వేమనపల్లి, జూన్ 30 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హమలీవాడ కట్ట పోచమ్మ దేవాలయం వద్ద ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల నడుమ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక మహిళలు పెద్దఎత్తున బోనాలతో తరలివచ్చారు. చెన్నూర్ మండలం లంబాడిపల్లి పోచమ్మ తల్లికి గ్రామస్తులు బోనాలు సమర్పించారు. ఇక్కడ ఎంపీటీసీ నగావత్ శ్రీనివాస్ గ్రామస్థులు పాల్గొన్నారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేమనపల్లి మండలం జిల్లెడ, జక్కెపల్లి తదితర గ్రామాల్లో గ్రామ దేవతలకు భకుతలు నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కోటపల్లి మండలంలోని పారుపల్లి గ్రామం సమీపంలోని భైరవ కోనపై వెలసిన భైరవుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నూర్, మంచిర్యాల నుంచి భక్తులు తరలివచ్చారు.

## అభివృద్ధితోనే గుర్తింపు

కోటపల్లి, జూన్ 30 : ప్రజా ప్రతినిధులు తమ కాలంలో చేసిన అభివృద్ధే తమకు గుర్తింపు అని మంచిర్యాల జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి అన్నారు. కోటపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మంత్రి సురేఖ అధ్యక్షతన ఆదివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధిలో ముందువరుసలో ఉంచారన్నారు. ఈ ఐదేండ్ల పాలన తనతో పాటు, ఎంపీపీ, ఎంపీటీలకు ఎంతగానో తృప్తినిచ్చిందని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని సమస్యలపై సభ్యులు చర్చించారు. పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనేతరులను అటవీ అధికారులు ఇబ్బందులు పెట్టకుండా చూడాలని, కోటపల్లి ఎస్సీ హాస్టల్ అదనపు గదులతో పాటు, సౌకర్యాలు కల్పించాలని, కోటపల్లి–పారుపల్లి వరకు ఉన్న బీటీ రోడ్డు మరమ్మతులు ప్రారంభించాలని తీర్మానాలు చేశారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్, ఎంపీపీ, జడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు, ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తుండడంతో మండల అధికారులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సమావేశంలో జడ్పీ కో–ఆప్షన్ సభ్యులు అజ్గర్ మోహియొద్దీన్, ఎంపీడీవో ఆకుల భూమయ్య, ఎంపీవో సత్యనారాయణ, సూపరింటెండెంట్ లక్ష్మయ్య, ఎంఈవో తిరుపతి రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ బద్రీనాథ్ స్వామి, పీహెచ్‌సీ వైద్యులు సత్యనారాయణ, పశువైద్యాధికారి పవన్ కుమార్, పీఆర్ ఏఈ రాజశేఖర్, మిషన్ భగీరథ ఏఈ వివేక్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

చెన్నూర్, జూన్ 30 : చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే వివేక్ తెలిపారు. పట్టణంలోని మారెమ్మవాడ, బేతాలవాడ, పెద్దవాడల్లో ఆదివారం ఆయన పర్యటించారు. ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటుతో పాటు, మురుగు కాలువలు, రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, తాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరారు. అందుకు ఆయన స్పందిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపాల్ అధికారులను ఆదేశించారు. అనంతరం పెద్దమ్మతల్లిని ఆయన దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

భీమారం, జూన్ 30 : మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి బోనాలకు ఎమ్మెల్యే వివేక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పూజలు చేశారు. ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని పేర్కొనానరు. ఈ కార్యక్రమంలో మదిరాజ్ సంఘం పెద్దలు దెబ్బటి శంకర్, దబ్బుట రాములు, గోస్కుల కొమురయ్య, సుంకరి దుర్గయ్య, నాయకులు పోడెటి రవి, జర్పుల రాజ్ కుమార్ నాయక్, జనగామ తిరుపతి, వేల్పుల శ్రీనివాస్, మహిళా సంఘం నాయకులు జనగామ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## రెండో ఉద్యోగం సాధించిన స్వప్న

- సన్మానించిన జగిత్యాల అదనపు కలెక్టర్ చిత్రు



జాడి స్వప్నను అభినందిస్తున్న జగిత్యాల అదనపు కలెక్టర్ చిత్రు

జన్నారం, జూన్ 30 : మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన జాడి రాజలింగు–రేణుక కూతురు జాడి స్వప్న మండల అగ్రికల్చర్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించింది. టీజీపీఎస్సీ జూన్ 26న విడుదల చేసిన ఫలితాల్లో ఆమెకు ఉద్యోగం లభించింది. 2023లోనే ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో టెక్నికల్ ఉద్యోం సాధించింది. కాగా, ఆమెతోపాటు, తల్లిదండ్రులను ఆదివారం వారి ఇంటివద్ద జగిత్యాల అదనపు కలెక్టర్ చిత్రు సన్మానించారు. ప్రస్తుత ఫుడ్‌కార్పొరేషన్ ఇండియాలో ఉద్యోగం వదులుకొని అగ్రికల్చర్ అధికారిణిగా ఉద్యోగం చేస్తానని, చాలా సంతోషంగాఉందని స్వప్న తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల తహసీల్దార్ విశ్వంబర్ పాల్గొన్నారు.

## విరమణ ఉద్యోగికి సన్మానం



ఏఈని సన్మానిస్తున్న ట్రాన్స్‌కో అధికారులు

భీమారం/చెన్నూర్ రూరల్, జూన్ 30 : విద్యుత్ శాఖ భీమారం మండల ఏఈ కుమారస్వామి ఆదివారం ఉద్యోగ విరమణ పొందగా, చెన్నూర్ ఏడీఈ రవి కుమార్ ఆధ్వర్యంలో ట్రాన్స్‌కో సిబ్బంది శాలువాలతో సన్మానించారు. విధి నిర్వహణలో అధికారులకు విరమణ సహజమన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మెర, చెన్నూర్, కోటపల్లి, జైపూర్ ట్రాన్స్‌కో ఏఈలు భాస్కర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మనోహర్, బూరుపల్లి లైన్‌మన్ రమేశ్, మద్దికల్ లైన్‌మన్ లక్ష్మినారాయణ, భీమారం టౌన్, బూర్గుపల్లి జేఎల్‌ఎంలు రమేశ్, వెంకటేశ్, మద్దికల్ జేఎల్‌ఎం రవి, ఎన్‌ఎంఆర్ లింగస్వామి పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడి కుటుంబానికి చేయూత

మంచిర్యాలటౌన్, జూన్ 30 : తమతో కలిసి చదువుకున్న బాల్యమిత్రుడు మృతిచెందగా, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు స్నేహితులు. ముల్కల్లకు చెందిన బోయిన రాజ్‌కుమార్ ఇటీవల మృతిచెందాడు. కాగా, మంచిర్యాల పట్టణంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్‌లో 1998–99 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు తమకు తోచినంత విరాళంగా జమచేశారు. రాజ్‌కుమార్ కుటుంబానికి ఆదివారం రూ.30 వేలను అందించారు. ఈ కార్యక్రమంలో పూదరి ప్రభాకర్, పాత నరేశ్, పూరెళ్ల రాజన్న, మద్దెర్ల ప్రశాంత్, గంగాధరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చెన్నూర్ రూరల్ : కిష్టంపేటలోని ప్రత్యేక సమావేశంలో అధికారులు, రైతులు



కోటపల్లి : రైతుభరోసాపై సమావేశం

# ‘రైతుభరోసా’ సకాలంలో ఇవ్వాలి

- ఆరెకరాల్లోపు అని కొందరు.., పదెకరాలని మరికొందరు.., కౌలు రైతులకు కూడా అమలుచేయాలని ఇంకొందరు
- సమయానికి ముందే అందించాలి
- ప్రత్యేక మహాజన సభ సమావేశాల్లో ప్రభుత్వాన్ని కోరిన రైతులు

చెన్నూర్ రూరల్/కోటపల్లి, జూన్ 30 : కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు అమలుచేసినట్టుగానే రైతులు ఎవుసం పనులు ప్రారంభించేనాటికే రైతుభరోసా అందించాలని రైతులు కోరుతున్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో చెన్నూర్ మండలం కిష్టంపేట రైతువేదికలో.., అలాగే కోటపల్లి రైతు వేదికలో ప్రత్యేక మహాజన సభ సమావేశాలు నిర్వహించారు. రైతుభరోసా విధానాలు, కొత్త నిభంధనలకు సంబంధించి రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను అధికారులు, ప్రజాప్రతినిధులకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుభరోసాను 10 ఎకరాల్లోపు రైతులకు అమలు చేయాలని కొందరు.., ఆరెకరాల వరకు ఇవ్వాలని మరికొందరు.., కౌలు రైతులకు కూడా అమలు చేయాలని ఇంకొందరు రైతులు కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు రైతుభరోసాను వర్తింపు చేయవద్దని, సాగు చేస్తున్న భూములకే అందించాలని వివరించారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించేనాటికి అందచేస్తేనే ప్రతిఫలం ఉంటుందని రైతులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. కిష్టంపేటలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ (కిష్టంపేట స్పెషల్ ఆఫీసర్), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్ట్రర్ అధికారి శృతి, పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, సిబ్బంది నరహరి శ్రీనివాస్, ఏఈవో సాయికృష్ణ, కోటపల్లిలో డిప్యూటీ రిజిస్ట్రర్ ఆడిటర్ ఆఫీసర్ రాథోడ్ భిక్కు, పీఏసీఎస్ మండలాధ్యక్షుడు పెద్దపోలు సాంబాగౌడ్, సీఈవో భూక్యా రాజు నాయక్, పెర్క లక్ష్మణ్ పాల్గొన్నారు.

### పనులు ప్రారంభం నాటికే ఇవ్వాలి..



కోటపల్లి, జూన్ 30 : రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించే నాటికి ప్రభుత్వం రైతుల ఖాతాలో రైతుభరోసా జమ చేయాలి. పదెకరాల్లోనూ పట్టా ఉన్న రైతులకు రైతుభరోసా వర్తింపచేయాలని కోరుతున్నా. దీంతో పాటు, సాగు చేస్తున్న పంటలకే ఇస్తే బాగుంటుంది.

- కొట్టె నారాయణ, రైతు, కోటపల్లి

### కాలయాపన చేయద్దు..



కోటపల్లి, జూన్ 30 : రైతులకు పెట్టుబడి సాయం అందించడంలో ప్రభుత్వం అభిప్రాయాల సేకరణ పేరుతో కాలయాపన చేస్తున్నది. దీంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులుకు ముందుగా రైతుభరోసా ఆర్థికతోడ్పాటు లభిస్తుంది.

- దుర్గం లింగయ్య, రైతు, ఎసన్వాయి

### షరతులు లేకుండా ఇవ్వాలి..



కోటపల్లి, జూన్ 30 : ప్రభుత్వం ఎలాంటి షరతులు, నిబంధనలు లేకుండా వెంటనే రైతు భరోసా అందించాలని రైతులు పంటల సాగు ప్రారంభించినా రాకపోవడంతో అప్పు తేవాల్సిన పరిస్థితి. ఆరెకరాల్లోపు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలి. అదీ సమయానికి ముందే అందించాలి.

- పందిర్ల శంకర్, రైతు, పిన్నారం

# పీహెచ్‌సీ భవనం.. వేర్వేరుగా ప్రారంభం

- ముందుగా ఎమ్మెల్యే.. ఆ తర్వాత జడ్పీ చైర్మన్ శిలాఫలకాల ఆవిష్కరణ
- అనివార్య కారణాల వల్ల ఇన్‌చార్జి మంత్రి సీతక్క పర్యటన రద్దు..
- సంబంధిత అధికారుల సమన్వయ లోపమే కారణమని పలువురి ఆరోపణ



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు(మొదటగా)



జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు

దహెగాం, జూన్ 30 : దహెగాం మండల కేంద్రంలోని 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.56 కోట్లతో నిర్మించిన పీహెచ్‌సీ భవనాన్ని ఆదివారం వేర్వేరు పార్టీల ప్రజాప్రతినిధులు వేర్వేరుగా ప్రారంభించారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్యాయి హరీశ్‌బాబు, కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు వేర్వేరుగా ప్రారంభోత్సవాలు నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై, భవనాన్ని ప్రారంభించాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల పర్యటన రద్దు అయ్యింది. దీంతో వేర్వేరుగా వచ్చిన ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ వేర్వేరుగా శిలాఫలకాలను ఆవిష్కరించారు. ముందుగా వచ్చిన ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు.. మధ్యాహ్నం 12:40 గంటలకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తదుపరి వచ్చిన జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు.. మధ్యాహ్నం 3 గంటలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ముందుగా ప్రారంభించిన ఎమ్మెల్యే.. భవనాన్ని పరిశీలించి, నిర్మాణంలో నాణ్యత లోపించిందని, ఇప్పుడే పగుళ్లు తేలుతున్నాయన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు(విజిలెన్స్) ఫిర్యాదు చేస్తానని తెలిపారు. అనంతరం ఏర్పాటు చసిన సమావేశంలో పీహెచ్‌సీలో సిబ్బంది కొరత తీర్చేందుకు కృషిచేస్తానని పేర్కొన్నారు. సిబ్బంది అందుబాటులో ఉంటూ దవాఖాన లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని, అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో వైద్యపరంగా సమస్య లుంటే తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. కాగా, వేర్వేరు ప్రారంభోత్సవాలకు సంబంధిత అధికారుల సమన్వయ లోపమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంబగౌని సులోచన, జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామరావు, ఎంపీటీసీ రాపర్తి జయలక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ కొండ్ర తిరుపతిగౌడ్, వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు హైమద్, పీఆర్ ఈఈ ప్రభాకర్, డీఈ రామ్మోహరావు, జేఈ రాజ్‌కుమార్, ఎంపీడీవో రాజేందర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సీతారాంనాయక్, వైద్యాధికారి అశ్విని, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భీమారం : సిబ్బందితో మాట్లాడుతున్న డీసీపీ బాస్కర్

## గంజాయి వినియోగంపై దృష్టిపెట్టాలి

మంచిర్యాల డీసీపీ భాస్కర్

జైపూర్, జూన్ 30 : గంజాయి వినియోగంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని పోలీసు సిబ్బందికి మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ సూచించారు. మంచిర్యాల పోలీస్‌స్టేషన్‌ను ఆదివారం ఏసీపీ వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన డీసీపీ, ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ వద్ద రికార్డులను పరిశీలించారు. నమోదైన కేసుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు, సిబ్బంది వివరాలు, పోలీస్‌స్టేషన్ పరిధి, భౌగోలిక పరిస్థితులు, స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ మోహన్, ఎస్ఐలు శ్రీధర్, నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

### భీమారం పోలీస్‌స్టేషన్‌లో..

భీమారం, జూన్ 30 : జైపూర్ సబ్ డివిజన్, శ్రీరాంపూర్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌ను డీసీపీ భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో కలియతిరిగి పరిసరాలాను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్ఐ రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత పోరాటంతో ఎన్నికలు సాధ్యం


మందమర్రి మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రౌండ్ టేబుల్ సమావేశం

మందమర్రి, జూన్ 30 : గిరిజన ప్రాంతంగా కొనసాగుతున్న మందమర్రి మున్సిపాలిటీకి పాలకవర్గ ఎన్నికల నిర్వహణ శాంతియుత పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని పలు రాజకీయ పార్టీలు, కుల, స్వచ్ఛంద సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. మందమర్రి పట్టణంలోని అంగడిబజార్ ఏరియాలో గల పద్మశాలీ భవన్‌లో మున్సిపాలిటీ ఎన్నికల సాధన జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. మందమర్రి మున్సిపాలిటీగా ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నా, పాలక వర్గం ఎన్నికలు జరుగకపోవడానికి గిరిజన చట్టం అములులో ఉండడమేనన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చట్ట సవరణ చేస్తే తప్ప ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని అందుకు సాధన జేఏసీ ప్రజల మద్దతు కూడగట్టి కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజా సంఘాల మద్దతుతో పార్లమెంట్‌లో చట్ట సవరణ చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. సుమారు ఏడు దశాబ్దాల క్రితం సింగరేణి బొగ్గు గనులు ప్రారంభమవడంతో కళ్యాణిఖనిగా ఏర్పాటైన మందమర్రి పట్టణం.. దినదినాభివృద్ధి చెందిందన్నారు. దీంతో మూడు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వం మున్సిపాలిటీగా ప్రకటించిందని వారు తెలిపారు. అంతకు ముందు ఉన్న ఊరు మందమర్రి గ్రామం ఎస్టీ రిజర్వేషన్ పంచాయతీగా ఉండడంతో మొత్తం పట్టణం ఏజెన్సీ కిందికి వెళ్లిందని వెల్లడించారు. ఏజెన్సీ చట్టం నుంచి తొలగించి, పాలకవర్గం ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. అందుకు జేఏసీ నాయకులు కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల సాధన జేఏసీ నాయకులు గుడికందుల రమేశ్, కస్తూరి శ్రీనాథ్‌చారి, అరుణ్, గంట రాకేశ్, భీంసేన్, వేణు, తిరుపతి, సోనాల్ శర్మ, ఉపేందర్, ముజాహిద్, ప్రణయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు, జేఏసీ సభ్యులు

## వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న ఎస్ఐ రవికుమార్

సీసీసీ నస్పూర్, జూన్ 30 : సీసీసీ టౌన్‌షిప్‌లోని శ్రీసాయి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు ఆదివారం సీసీసీ నస్పూర్ ఎస్ఐ రవికుమార్ అన్నదానం చేశారు. తన కొడుకు శ్రీయాన్‌తేజ్ 7వ పుట్టినరోజు సందర్భంగా ఎస్ఐ దంపతులు ఆశ్రమాన్ని సందర్శించి, వృద్ధుల బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం వారికి అన్నదానం చేశారు. వృద్ధాప్యంలో వారు సంతోషంగా బతికేందుకు ఆశ్రమ నిర్వాహకులు కృషిచేయాలని సూచించారు.

## పిన్సిపాల్‌కు సన్మానం

కాసిపేట, జూన్ 30 : కాసిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ ఉద్యోగ విరమణ పొందగా, ఆదివారం మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల డీఐఈవోలు శైలజ, శంకర్ ఘనంగా సన్మానించారు. శాలువాలు, పూలమాలలు, జ్ఞాపకలు అందించి, సత్కరించారు. అధ్యాపకులు, ప్రిన్సిపాల్ కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏవో ఉద్యోగానికి ఎంపిక



సాయికిరణ్

దండేపల్లి, జూన్ 30 : దండేపల్లి మండల కేంద్రానికి చెందిన పెండ్యాల సాయికిరణ్ ఏవో ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 42వ ర్యాంకు సాధించాడు. తండ్రి సత్యనారాయణ ఆర్టీసీలో రిటైర్డయ్యారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో సాయికిరణ్.. బీఎస్సీ అగ్రికల్చరల్ పూర్తి చేసి, ఏవో ఉద్యోగానికి పరీక్ష రాశాడు. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు సాయికిరణ్‌ను అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కాసిపేట, జూన్ 30 : కాసిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు సిద్ధం తిరుపతిని ఆదివారం మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పరామర్శించారు. తిరుపతి తండ్రి ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసుకున్న దివాకర్ రావు.. ఆయన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చిత్రాపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ జిల్లా అడ్ హక్ కమిటీ

కాగజ్‌నగర్, జూన్ 30 : కాగజ్‌నగర్ పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో ఆదివారం అఖిల భారతీయ ఆదివాసీ కోలావార్, (మన్నెవార్) సంక్షేమ సంఘం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అడ్ హక్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డబ్బా బాపు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుర్మ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా డబ్బా ప్రకాశ్, కార్యవర్గ సభ్యులుగా రంగన్న, అశోక్, సత్తయ్య, సురేశ్, శ్రీనివాస్ తదితరులు ఎన్నికయ్యారు.

## దండేపల్లిలో కార్డన్ సెర్చ్



స్థానికులతో మాట్లాడుతున్న ఎస్ఐ భూమేశ్

దండేపల్లి, జూన్ 30 : దండేపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఉదయం పాత ఎమ్మార్వో కార్యాలయ కాలనీలో ఎస్ఐ భూమేశ్ ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తనిఖీలు చేశారు. అక్రమ వ్యాపారం, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని, యువత వ్యసనాలకు దూరంగాఉండాలని సూచించారు. అనంతరం మావోయిస్టు సభ్యులతో ఉన్న ఫొటోలు, వారిపై ఉన్న రివార్డ్‌తో కూడిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ మైనింగ్‌స్టాఫ్ పిట్ కమిటీ

శ్రీరాంపూర్, జూన్ 30 : శ్రీరాంపూర్ ఏరియా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆర్కే–6 గని మైనింగ్ స్టాఫ్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం గనిపై నిర్వహించారు. డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా పాల్గొని, నూతన కమిటీని నియమించారు. ఉపాధ్యక్షుడిగా మోత రమేశ్, కార్యదర్శిగా కిన్నెర చంద్రమౌలి, సహాయ కార్యదర్శిగా కేదారి రమేశ్, ఏ రిలే కార్యదర్శిగా ముద్దసాని అనుదీప్, బీ రిలే కార్యదర్శిగా బొడ్డు సాయికృష్ణ, సీ రిలే కార్యదర్శిగా తాళ్ల రవికుమార్, జనరల్ షిఫ్ట్ కార్యదర్శిగా బోయిన నర్సయ్య ఎన్నికయ్యారు. ఏరియా కార్యదర్శి ఎం బాపు, ఆర్కే–6 పిట్ కార్యదర్శి సంగం సదానందం పాల్గొన్నారు.

కాసిపేట, జూన్ 30 : మండలంలోని సోమగూడెం కమ్యూనిటీ హాల్‌లో ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సభాధ్యక్షుడిగా చొప్పరి శ్రీహరి వ్యవహరించగా, ముఖ్య అతిథులుగా బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బియ్యాల వెంకటస్వామి హాజరయ్యారు. కాసిపేట–1వ గని ఉపాధ్యక్షుడిగా చొప్పరి శ్రీహరి, కార్యదర్శిగా శఖ్యం శంకరయ్య, సహాయ కార్యదర్శిగా జెట్టి ప్రశాంత్, ఏ రిలే ఇన్‌చార్జిగా బల్లెం శ్రీనివాస్, బీ రీలే ఇన్‌చార్జిగా దినేశ్, సీ రిలే ఇన్‌చార్జిగా ఉదయ్ మహేందర్, జనరల్ షిఫ్ట్ ఇన్‌చార్జిగా రాజు, వర్క్‌మన్ ఇన్‌స్పెక్టర్‌గా రంజిత్ కుమార్ ఎన్నికయ్యారు. పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి రాజేందర్, పార్వతి సురేశ్, కమిటీ సభ్యులు లింగయ్య, మహేశ్ పాల్గొన్నారు.

## ఒకరి రిమాండ్

కన్నెపల్లి, జూన్ 30 : కన్నెపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడిన మెట్‌పల్లి పంచాయతీ పరిధి ఏసయ్యపల్లి గ్రామానికి చెందిన గోమాస దేవదాస్‌ను రిమాండ్ చేసినట్లు ఎస్ఐ గంగారం తెలిపారు. రెండేండ్లుగా ఆ మహిళను బెదిరిస్తూ అత్యాచారానికి పాల్పడగా, బాధితురాలు కన్నెపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో శనివారం రాత్రి బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి ఎదుట హాజరు పర్చగా రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స కార్యవర్గం

రెబ్బెన, జూన్ 30 : రెబ్బెన మండలం గోలేటిలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రిక్కల నారాయణరెడ్డి తెలిపారు. క్లబ్ అధ్యక్షుడిగా సదానందం, కార్యదర్శిగా మారిన చందర్, కోశాధికారిగా అన్నం రమేశ్, డైరెక్టర్లుగా వంగ మహేందర్‌రెడ్డి, భాస్కర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్‌పర్సన్ అరికిల్ల రాజయ్య, జోన్ చైర్‌పర్సన్ రైతు వెంకటేశం, లయన్ ఉజ్వల్ కుమార్ బెహరా ఉన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

కెరమెరి, జూన్ 30: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మహ్మద్ అఙ్జద్‌పాషా తెలిపారు. అన్ని శాఖల అధికారులు నివేదికలతో హాజరుకావాలని సూచించారు.

## వారసంత వేలం వాయిదా

జైనూర్ జూన్ 30 : మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే వార సంత వేలం పాటను ఆదివారం నిర్వహించగా, సరైన ధర రాకపోవడంతో వాయిదా వేసినట్లు జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ ఇన్‌చార్జి ఈవో ఉదయ్‌రామ్ ప్రసాద్ తెలిపారు. జూలై 2న వేలం నిర్వహిస్తామని తెలిపారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు

కాసిపేట, జూన్ 30 : కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ కూలీలు నివాసం ఉండే ప్రాంతాల్లో దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం 8 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టత కోసం పనిచేయాలి

మంచిర్యాలటౌన్, జూన్ 30 : కాంగ్రెస్ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని పార్టీ మంచిర్యాల పట్టణాధ్యక్షుడు తూముల నరేశ్ పిలుపునిచ్చారు. మంచిర్యాలలోని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు నివాసంలో ఆదివారం ముఖ్య నాయకులు, ఇన్‌చార్జీలతో సమావేశమయ్యారు. మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, వైస్ చైర్మన్ మహేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, డీసీసీ అధికార ప్రతినిధి సిరిపురం రాజేశం, టీపీసీసీ జనరల్ సెక్రటరీ చిట్ల సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.